July 21, 2011, Andhra Jyothi

### భారతీయ విద్యాభవన్‌లో

# 29న టీసీఎస్ ఐటీ విజ్-2011

భారతదేశంలో అతిపెద్ద ఇంటర్ స్కూల్ ఐటీ క్విజ్‌గా గుర్తింపబడ్డ టీసీఎస్ ఐటీ విజ్ ఈ నెల 29న కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో జరుగనుంది. హైదరాబాద్ ప్రాంత పరిధిలో జరుగనున్న ఈ పోటీలో విజేతలుగా నిలిచిన అభ్యర్థులు డిసెంబర్‌లో జరుగనున్న జాతీయ స్థాయి ఫైనల్స్‌లో హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారు.

ఎనిమిది నుంచి 12వ తరగతి వరకూ చదివే అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులే అని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఒక స్కూల్ నుంచి ఎన్ని టీమ్‌లు అయినా పోటీలో పాల్గొనవచ్చని.. టీమ్‌కు ఇద్దరు సభ్యులు మాత్రం ఖచ్చితంగా ఉండాలని ఆ ప్రకటనలో తెలిపారు. ప్రాంతీయ స్థాయి పోటీలు ప్రస్తుతం హైదరాబాద్‌తో పాటుగా మరో 11 నగరాల్లో జరుగనున్నాయి. ఎంట్రీలను పంపగోరు అభ్యర్థులు ఈ నెల 26 లోపు మాదాపూర్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆఫీసులోని ఐటీ విజ్ కో ఆర్డినేటర్‌కు స్వయంగా అందజేయవచ్చు. మరిన్ని వివరాలకు 92462 90091 నెంబర్‌లో సంప్రదించవచ్చు.

–సిటీలైఫ్ ప్రతినిధి